అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 30 జనవరి 2023



ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు రావొద్దు

నాంపల్లి : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లుపై నిర్ణయం చెప్పకుండా తెలంగాణలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు రావద్దని ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండల అధ్యక్షులు బుషిపాక శాంతి కుమార్ మాదిగ అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనవరి 30న ఇందిరాపార్క్ వద్ద అనాథ పిల్లల సమస్య పరిష్కారం కోసం జరిగే అనాథల హరిగోశ మహా దీక్షకు గ్రామాల నుంచి అనాథలను దీక్షకు తీసుకురావాలని, ఫిబ్రవరి 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశానికి గ్రామం మండల నూతన కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక నరేష్ మాదిగ, మాజీ అధ్యక్షులు గాదెపాక యాలాద్రి మాదిగ, మండల నాయకులు పూదరి సైదులు మాదిగ, ఊరుపక్క వెంకటయ్య, మంగి మహేష్, గడ్డం శీను, ఎదుల్ల కోటేష్, బుషిపాక ప్రశాంత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఇటీవల మరణించిన రామనర్సయ్య కుటుంబసభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అయిలయ్య ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సెంటర్ చైర్మెన్ సైదాపురం సురేష్ ,రమేష్, నర్సింగరావు, శాంతమ్మ యాదగిరి ,నరేష్, నర్సింహులు పాల్గొన్నారు..

తహసీల్దార్ కావలెను..!

•మిర్యాలగూడ అంటేనే భయపడుతున్న అధికారులు •ఇష్టారాజ్యంగా ఇన్‌చార్జి తహసీల్దార్ •పైసలిస్తేనే ఫైలు ముందుకు •ఆదాయమే లక్ష్యం.. మరిచిన సేవలు •కార్యాలయంలో ప్రయివేటు వ్యక్తుల పెత్తనం •దరఖాస్తుదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలకు సేవలు అందించాల్సిన తహసీల్దార్ కార్యాలయం అవినీతి అడ్డాగా మారింది. కార్యాలయానికి పూర్తి బాధ్యతలు గల తాసిల్దార్ లేకపోవడంతో ఇన్‌చార్జి తహసీల్దార్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీలు, మిర్యాలగూడ పట్టణంలో 48 వార్డులు సుమారు మూడు లక్షల జనాభా ఉన్న ఈ తాసిల్దార్ పరిధిలో నిత్యం వందలాది మంది వివిధ పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వస్తు పోతూ ఉంటారు. నిత్యం అర్జీదారులతో కిటకిటలాడే తహసిల్దార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారింది. పూర్తిస్థాయి తాసిల్దార్, మండల రెవెన్యూ అధికారులు లేకపోవడంతో పాటు కార్యాలయంలో సరిపోను క్రింది స్థాయి సిబ్బంది లేకపోవడంతో సర్టిఫికెట్ల కోసం అర్జీదారులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 8 నెలలుగా ఇన్‌చార్జి తాసిల్దార్ కొనసాగుతూ ఉండడంతో కార్యాలయంలో దళారులదే రాజ్యాంగా మారిందని విమర్శలున్నాయి. గతంలో ఇక్కడ పోస్టింగ్ కోసం తాసిల్దారులు పెద్దగా పోటీ పడేవారు. ఇటీవల అక్రమ కట్టడాల కూల్చివేత విషయంలో అధికార పార్టీ నేతల మధ్య వైరుధ్యం నెలకొంది. ఈ నేపథ్యంలో తాసిల్దార్ బదిలీ కాగా అప్పటి నుండి ఆ పోస్టులోకి వచ్చేందుకు తాసిల్దార్లు భయపడుతున్నారని ప్రచారం ఉంది. అందులో భాగంగానే గత కొన్ని నెలలుగా పూర్తి బాధ్యతగల తహసీల్దార్ రావడంలేదని విమర్శలు ఉన్నాయి. ఇంత పెద్ద కార్యాలయానికి తాసిల్దార్ కావాలంటూ దరఖాస్తుదారుల మొరపెట్టుకుంటున్నారు.

పైసలు ఇస్తేనే ఫైలు ముందుకు...

కార్యాలయంలో ప్రధానమైన సర్టిఫికెట్లు, ముఖ్యమైన పనులు కావాలంటే పైసలిస్తేనే ఫైలు ముందుకు కదిలే పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో ప్రధానంగా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరుగుతుండడతో ఆ విభాగంలో కాసుల వర్షం కురిపిస్తుంది. అన్ని రకాల డాక్యుమెంట్లతో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన అర్జీదారులకు మెరుగైన సేవలందించాల్సినప్పటికి పైసలిస్తేనే పనిచేసే పెడతామంటూ పేచిలు పెడుతూ అందిన కాడికి దండుకుంటున్నారు. వాస్తవానికి బయట స్లాట్ బుకింగ్ చేయించుకున్నాక కేవలం రిజిస్ట్రేషన్ కోసమే తాసిల్దార్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి



రావాల్సి ఉంటుంది. కానీ కార్యాలయంలోనే స్లాట్ బుకింగ్ చేస్తూ అడ్డదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో స్లాట్ బుకింగ్ 2వేలు తక్కువకాకుండా 10వేలు వరకు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ జరిగే భూముల విలువలను బట్టి కొనుగోలు అమ్మకాలు దారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఈ విభాగంలో ఓ ప్రయివేటు వ్యక్తి పెత్తనం చెలాయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అతని ద్వారా రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలకు బలంమిస్తున్నాయి. అదే కాకుండా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, లీగల్ హెయిర్, కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులు, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపణ గుప్పుమంటున్నాయి. డబ్బులు ఇవ్వకపోతే విచారణ పేరిట కాలయాపన చేస్తూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని అర్జీదారులు ఆరోపిస్తున్నారు. వివాదాల్లో ఉన్న భూముల విషయంలో కూడా విద్యార్థుల ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఆదాయమే లక్ష్యం... మరిచిన సేవలు

ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసిన రెవెన్యూ అధికారులు ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపణలున్నాయి. కార్యాలయంలో ప్రధాన పోస్ట్ అయిన తహసిల్దార్ అధికారులు లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దారే ఇన్‌చార్జి తహసిల్దారుగా వ్యవహరిస్తున్నారు. కేవలం రిజిస్ట్రేషన్‌కు మాత్రమే ప్రాధాన్యతిస్తూ సాధారణ సర్టిఫికెట్ల సేవలకు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. రోజంతా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే కాలం గడుపుతూన్నారని అర్జీదారులు విమర్శిస్తున్నారు. రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సర్టిఫికెట్లు అందడం లేదని దరఖాసుదారులు వాపోతున్నారు. పైగా ఇంత పెద్ద కార్యాలయంలో ఒక్కరే రెవెన్యూ అధికారి ఉండడం వల్ల అతనికి విధులు తలకు మించిన భారంగా మారడంతో పాటు ప్రభుత్వ పనులు, అధికారుల పర్యటనల కారణంగా దరఖాస్తుదారులకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలున్నాయి. తమ సమస్యను చెప్పుకున్నందుకు కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులతో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల కోసం రోజూల తరబడి కార్యాలయంలోని తెలుగు చెట్ల కింద పడికాపులు కాస్తూ దరఖాదారుడు ఇబ్బందులు పడుతున్నారు.

స్పందించని ఇన్‌చార్జి తహసీల్దార్

కార్యాలయంలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై వివరణ తెలుసుకునేందుకు ఇన్‌చార్జి తహసీల్దార్ అనిల్ కుమార్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు మహ్మద్ మృతి

•సంతాపం ప్రకటించిన జూలకంటి, ముదిరెడ్డి, మల్లు, వివిధ పార్టీల నేతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు ఎండీ. మహమూద్ (65) అనారోగ్యంతో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై శనివారం రాత్రి మృతి చెందారు. మహమూద్ 1980లో జూనియర్ కాలేజీలో చదివేటప్పుడు ఎస్ఎఫ్ఐ కాలేజ్ అధ్యక్షుడిగా పనిచేశారు. అప్పటినుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ నేతగా పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేశారు. పాన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తూనే మహమూద్ ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారు. మహమూద్ భార్య అమీనా బేగం 2009 నుండి 2014 వరకు మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశారు. ఆ సమయంలో పట్టణ పేద ప్రజల సమస్యలపై కౌన్సిల్లో అనేకమార్లు ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేశారు. పట్టణ ప్రజలకు మహమ్మద్ సుపరిచితుడుగా ఉన్నారు.

మహమూద్ మృతి పార్టీకి తీరనిలోటు : జూలకంటి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు ఎండీ. మహమూద్ మృతి పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మహమూద్ మృతదేహాన్ని నల్లగొండ, సూర్యాపేట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డితో కలిసి సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రజా ఉద్యమాల్లో పాల్గొనే వారని గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సభలో పరిష్కారం కోసం ఆనాడే అనేక పోరాటాలు చేశారన్నారు. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరి పేద ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్మించారన్నారు. కౌన్సిలర్ భర్తగా వార్డు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వార్డ్ అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. ఆయన మృతి పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. మహమూద్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జగదీష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవినాయక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, కౌన్సిలర్ ఎంఎ. ఘని, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామ్మూర్తి, పరశురాములు పోలెబోయిన వరలక్ష్మి, వినోద్‌నాయక్, అయూబ్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, జగదీష్ చంద్ర, కృపాకర్‌రెడ్డి, గోవర్ధన, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు బక్క శ్రీనివాస్‌చారి, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, నాయకులు పాపిరెడ్డి, లక్ష్మీనారాయణ, రామచంద్ర, కోడైరెక్క మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి , కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సైదులు బాబు, సోహెబ్, విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య, సూర్యనారాయణ, బీఎం.నాయుడు, మంద రాజు, దేవయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి

•ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో 18 లక్షలు ,6వ వార్డులో 16.50లక్షల,19వ వార్డులో 19.05 లక్షలు , 26వ వార్డులో 13 లక్షలు, 27వ వార్డులో 13లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డులు, డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రయినేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, అపర్ణ వెంకట్, ఫాతిమా ఖాజా, మైస రమేష్, చందర్‌రావు, బెజవాడ శిరీష శ్రవణ్, కందుల కోటేశ్వరరావు, శివ సుబ్బారావు, ప్రసన్న కోటిరెడ్డి, షాబుద్దీన్, గుత్తేదారుడు దొడ్డ సత్యనారాయణ, నాయకులు చింతల నాగేశ్వరరావు, సాదిక్, మహిళా అధ్యక్షురాలు రోజా రమణి, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మద్దిరాల



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పేదలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు విమర్శించారు. ఆదివారం మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయకార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాత గ్రామీణ పేదల కొనుగోలు శక్తి పెరిగినట్టు అనేక గణాంకాలు చెబుతున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వంత పాడుతూ ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీకి కేటాయించిన కేటాయింపులను సైతం కాంట్రాక్టర్లకు కట్ట పెడుతుందని విమర్శించారు. జిల్లాలో కూలీలకు మూడు నెలలుగా పెండింగ్ బిల్లులు బకాయిలుగా ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా కమిటీ సభ్యులు కల్లెపెల్లి భాస్కర్, పులసరి వెంకటముత్యం, జీఎంపీఎస్ జిల్లా సహాయకార్యదర్శి ఉప్పుల రమేష్, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వల్లోజు రామ్మూర్తి ,లంజపెల్లి ఎల్లయ్య, ఉబ్బ న వీరయ్య, వెంపటి మల్లయ్య, బొబ్బిలి మీనయ్య, ఉబ్బని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్యామల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన, పలుపనులకు శంకుస్థాపన

• పాల్గొననున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారిలు వివిధ వార్డులలో పర్యటించి పరిశీలించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు 5 వ వార్డు మహాలక్ష్మి రెసిడెన్సీ వద్ద 2కోట్ల వ్యయంతో వరద కాల్వ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. 10.30 గంటలకు 25 వ వార్డు సాగర్ రోడ్ వద్ద 2 కోట్ల వ్యయంతో గంధం వారి కుంట వరకు నిర్మించే వరద కాలువకు శంకుస్థాపన, 11 గంటలకు 32 వ వార్డు రాక్ హిల్స్ కాలనీ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వద్ద 2కోట్ల వ్యయంతో బక్కతాయి కుంట వరకు నిర్మించే వరద కాలువకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-అర్వపల్లి



పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సుధాకర్ పీవీసీఎండి మీలా మహదేవ్ అన్నారు. మండలపరిధిలోని తిమ్మాపురం సూర్య దేవాలయంలో సుధాకర్ పీవీసీ అధినేత మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా సూర్యాపేట గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుధాకర్ పీవీసీ సహకారంతో తయారు చేయించిన జూట్ బ్యాగులను అందజేశారు. వీటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్య క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌రెడ్డి, గ్రీన్‌క్లబ్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆర్పీలు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తుందన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, అదేవిధంగా స్త్రీ నిధిని ఏర్పాటు చేసి మహిళలు బలోపేతం కావడానికి కృషి చేస్తుందన్నారు. మహిళా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీ సంఘం యూనియన్ అధ్యక్షురాలు బండారు శ్రీదేవి, కార్యదర్శి హేమలత పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కనుగొనంగా తమ వేతనాలు పెంచే విధంగా తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దృష్టికి తీసుకెళ్లారని ఎమ్మెల్యేలు కోరారు అదే విధంగా ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు నాలుగు వేల నుండి పదివేల వరకు పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిఎన్టియుసి నాయకులు పచ్చిపాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేలమర్రిలో బోదకాలు నిర్ధారణ పరిక్షలు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని నేలమర్రి గ్రామంలో ఆదివారం మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని నేలమర్రి గ్రామంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ పర్య వేక్షణలో ముందస్తుగా బోదకాలు వ్యాధి నిర్ధారణ కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. 500 మంది ప్రజల నుండి రక్త నమూనాలు సేకరించి జిల్లా ఫైలేరియా లేబరేటరీకి పంపించినట్లు వైద్యాధికారి యెల్లా శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి మురికి నీళ్లలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా బోదకాలు వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ దోమతెరలు వాడాలని చెప్పారు. ఈ వ్యాధినీ నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలగం సోమయ్య, జిల్లా ఉప మలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, సూపర్వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు బీ.స్వాతి, కవిత, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, మధుకర్, లింగయ్య, సురేష్, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, పద్మ, నరసమ్మ, నాగమణి, సుచరిత, మమత, పావని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట టీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు మాద నగేష్‌గౌడ్, పెండెం సదానందం, రాచకొండ వెంకన్నగౌడ్ తదితరులున్నారు.

శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-అర్వపల్లి



ఫిబ్రవరి ఒకటి నుండి ప్రారంభం కానున్న శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలకేంద్రంలోని ఆలయంలో ఆలయ చైర్మెన్ చిలంచర్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ మాట్లాడారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్లప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఆలయ ధర్మకర్తలు కోటమర్తి మల్లయ్య, పులిచర్ల ప్రభు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు రాంబాబు, ఆనంద్‌దీక్షితులు, పవన్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణలో బహుజన కులస్తుల వ్యాపారాలపై మార్వాడీల దండయాత్ర

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల కేంద్రంలో ఆదివారం మొబైల్ సెల్స్, సర్వీసెస్ నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి వ్యాపారులు మార్వాడి షాపులు పెట్టి మా పొట్టలు కొట్టొద్దంటూ అన్ని రాజకీయ పార్టీ నాయకులకు వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఏ ఊరు చూసినా ప్రతివ్యాపారంలోనూ మార్వాడీలు ఎంటర్ అయిపోయారన్నారు. ఈస్టిండియా కంపెనీ మాదిరి తెలుగు రాష్ట్రలలో జిలేబి, పానీపూరి, సమోసా వ్యాపారాలతో మొదలెట్టి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర వ్యాపారాలను శాసించే స్థాయికి ఎదిగి పోయారన్నారు. డబ్బు ఎవరికీ ఊరికే రాదు కదా అని ఓ వ్యక్తి చెప్పిన సూక్తిని మన వాళ్ళు బాగా పాటిస్తూ.. రూపాయి తగ్గుతుంది కదా అని మనం మార్వాడి వ్యాపార సంస్థలను ప్రోత్సహిస్తూ మన స్థానిక,బహుజన కులాల వ్యాపారస్తులకు పాడే కట్టేస్తున్నామన్నారు. ఇలాగే కొనసాగితే కొన్నాళ్ళకు మార్వాడి సేట్ల దగ్గర మనం బానిసలాగా బతికే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అధ్యక్షులు వంగపల్లి రంజిత్‌కుమార్, షేక్ ఖదీర్,డి.నరేందర్, సైదానాయక్, నరేష్, స్వామి పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన పోస్టల్ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని తాళ్ళమల్కాపురం గ్రామంలో బీపీఎంగా విధులు నిర్వహిస్తున్న రాతికింది నరేష్, గరిడేపల్లి ఎస్వోలో ఎబీపీఎంగా విధులు నిర్వహిసున్న గుడెపురి వీరాంజనేయులు డిపార్ట్మెంట్ పోస్ట్ మెన్‌గా పదోన్నతి పొందారు. అంతేకాక మేడారం ఎబీపీఎంగా విధులు నిర్వహిస్తున్న రామనర్సు దాచారం బీపీఎంగా బదిలీ కావడంతో స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ ధారవత్ చందు లాల్ అధ్యక్షతన మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని ఆదివారం తోటి ఉద్యోగుల సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ హెడ్ పోస్ట్ మాస్టర్ లక్ష్మీనారాయణ, ఎండీ. సిరాజుద్దీన్, హుజూర్ నగర్ సబ్ పోస్ట్ మాస్టర్ ఖాజామియ్యా, అకౌంటెంట్ రాము, ఉపేందర్ రెడ్డి, బిపిఎంలు చంద్రయ్య, పుల్లయ్య, రాము, నాగరాజు, బలరాం, అంజి, సైదులు, రాంబాబు, శ్రీయాంక, ఎస్‌కే. మహబూబ్ బాషా, వెంకటాచారి, సైదులు, సంజీవ్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ నాయకులను వేధిస్తే ఊరుకోం

నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలంలోని కంచనపల్లి,బొడ్డుగూడెం గ్రామాలలో సీపీఐ నాయకులపై వేధింపులను ఆపకపోతే ఊరుకునేది లేదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హెచ్చరించారు. ఆదివారంమండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గత గురువారం కంచనపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య అంజమ్మ, వారి కూతురు ప్రవళిక పొలం నాటును బీసునర్సయ్య ట్రాక్టర్‌తో దున్ని చెడకొడుతుండగా అంజమ్మ చంద్రయ్య ఆపినందుకు బీసునర్సయ్య ట్రాక్టర్‌తో అంజమ్మ కాళ్ళ మీదినుండి పోవడంతో కాలు విరిగిందన్నారు.అధికారపార్టీ నేతలు, అధికారులు ఏకపక్షంగా సీపీఐ నాయకులపై కేసులు పెడుతూ వేధింపులు పాల్పడుతున్నారన్నారు.బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము ఇటీవలే జరిగిన శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించామన్నారు.భవిష్యత్‌లో పొత్తులపై ఆలోచన వచ్చింది కానీ బీఆర్ఎస్ నాయకుల అండదండలతో సీపీఐ నాయకులను వేధించడం సరికాదన్నారు.తుంగతుర్తి స్థాయి సమావేశం అడ్డగూడూరులో నిర్వహించి కార్యచరణను త్వరలో ప్రకటిస్తామన్నారు.విషయాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా నాయకులు హరిశ్చంద్ర, చేడె చంద్రయ్య, మండల కార్యదర్శి చేడె భిక్షం, సోలిపురం నాగిరెడ్డి, చెడిపల్లి రవీందర్ పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన

నవతెలంగాణ -భువనగిరి



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక డీఈఓ కార్యాలయం ముందు ఆదివారం జీరో సర్వీసు ఉపాధ్యాయులకు బదిలీలలో అవకాశం కల్పించాలని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పైరవీ బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా యూఎస్‌పీఎస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జీరో సర్వీస్‌కు బదిలీలలో అవకాశం కల్పించాలని, పైరవీ బదిలీలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిరియాల దామోదర్, ఎస్.భాస్కర్ ,ముక్కెర్ల యాదయ్య మైలారం సత్తయ్య, కె.రాజగోపాల్, ఎన్.లక్ష్మీనర్సింహారెడ్డి, పి.గోపాలకృష్ణ, పి.సత్తయ్యపి.మురళి,ప్రవీణ్‌కుమార్, గిరీష్‌కుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రభుత్వ సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-అడ్డగుడూర్



అడ్డగుడూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ సొంత భవనాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.ఆదివారం మండలపరిధిలోని కోటమర్తి గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్డగుడూర్ మండలం ఏర్పాటు అయి తొమ్మిదేండ్లవుతున్నా కూడా ఇప్పటి వరకు మండలకేంద్రంలో ప్రభుత్వ ఆఫీసులు లేక పోవడంతో ప్రజల సౌకర్యాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మండలంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ లాంటి కార్యాలయాలకు స్థలం ఉన్న కూడా ఇప్పటివరకు నిర్మాణం చేయడంలో ప్రభుత్వవైఖరి ఏంటో చెప్పాలని కోరారు.అనంతరం మండల నాగేశ్వర్‌రావు సంతాపసభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రుఅనిల్‌కుమార్, కోటమర్తి గ్రామశాఖ కార్యదర్శి కందుల ఐళ్లమళ్ళ,మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య, శ్రీను, నాగార్జున, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం భజరంగ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథి హాజరై మెమెంటోలు, ప్రైజ్ మనీ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, ఎజాస్, భజరంగ్ యూత్ సభ్యులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్డి, రావుల పాలనకు చరమగీతం పాడుదాం

•డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్

నవతెలంగాణ-పెన్ పహాడ్



తెలంగాణలో రెడ్డి, వెలమ దొరల పాలనకు చరమగీతం పాడదామని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి సింగిరెడ్డిపాలెం, మీదుగా మండల కేంద్రానికి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డీఎస్పీ జెండా, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 శాతం లేని అగ్రకుల దొరల రాజ్యాన్ని దింపి 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీల ,రాజ్యాన్ని నిర్మించేందుకే స్వరాజ్య పాదయాత్ర అని తెలిపారు. పేద వర్గాలు వారి ఓట్లను అమ్ముకోవద్దని ఓట్లను అమ్ముకోవడం మహా పాపమని తెలిపారు. మన ఓట్లతో మన ప్రభుత్వాన్ని స్థాపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య పాదయాత్ర ఇన్‌చార్జి లక్ష్మణ్, డీఎస్పీ జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమీద శ్రీనివాస్ మహారాజ్, డీఎస్పీ మండల అధ్యక్షులు సురపల్లి సైదులు మహారాజ్, డీబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ, మండల కమిటీ సభ్యులు ఒగ్గు రాజు, ఒగ్గు కిరణ్ కుమార్, రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



చెర్వుగట్టు కల్యాణకట్నాల హుండీ ఆదాయం రూ.6,18,725

నార్కట్‌పల్లి : శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెర్వుగట్టులో ఆదివారం తెల్లవారుజామున జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణంకు భక్తులు సమర్పించిన కట్నాలను అదే రోజు సాయంత్రం దేవాదాయశాఖ అధికారులు లెక్కించారు. రూ.6,18,725 వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్‌కుమార్ పేర్కొన్నారు. గత సంవత్సరం 2022 శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కళ్యాణకట్నాల హుండీ ఆదాయం రూ. 10,19,190 లు వచ్చింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ దేవాదాయ ధర్మాదాయశాఖ, నల్లగొండ, సహాయ కమీషనర్ కే. మహేంద్రకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎం. వెంకటలక్ష్మీ, దేవస్థాన ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ, వివిధ దేవాలయాల డిప్యూటేషన్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ నర్సింహ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం కొట్టాల గ్రామ మాజీ సర్పంచ్ గంట నరసింహ శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి ఆదివారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, ఓబీసీ కోఆర్డినేటర్ ముద్దం నరసింహగౌడ్, ఇబ్రహీం, సిద్దపురం జంగయ్య, జీవన్, ఒలుగూరి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కల్యాణం కమనీయం..

- తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి
- జనసంద్రంగా మారిన చెర్వుగట్టు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శైవ క్షేత్రాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కల్యాణం ఆదివారం తెల్లవారు జామున నయనానందకరంగా..భక్త జనుల శివనామస్మరణల మధ్య వైభవంగా...కళ్యాణం కమనీయంగా జరిగింది. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరుడి కల్యాణానికి ముందు స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఘట్టాన్ని శైవశాస్త్రానుసారం చుడముచ్చటగా నిర్వహించారు. పల్లకి ఊరేగింపుతో సేవతో కల్యాణ మండపానికి శివపార్వతులను తోడ్కొని వచ్చి రంగురంగుల



రకరకాల పూలు, విద్యుత్ దీపాలంకరణలు, పచ్చని తోరణాలతో అలంకరించిన కల్యాణ మండపంలో ఆసీనులుగావించారు. పట్టువస్త్రాలు, పూలమాలాంకృతులైన వధూవరులు శివపార్వతులను ముస్తాబు చేసి కల్యాణఘట్టాన్ని రమణీయంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ సారథ్యంలోని అర్చక బృందం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని శాస్త్రయుక్తంగా వేదమంత్రోచ్చరణల మధ్య, భక్తుల హరహర మహాదేశ, శంభోశంకర స్మరణల మధ్య జరిపించారు. శివ పార్వతుల మంగల్యాణ ధారణ ఘట్టాన్ని తిలకించిన భక్తజనం భక్తీ పారవశ్యంతో పులకించారు. అనంతరం తలంబ్రధారణ ఘట్టం నిర్వహించారు.

తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ టీ.వినయ్ క్రిష్ణారెడ్డి

ప్రతి సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తమి పురస్కరించుకొని నిర్వహించే శ్రీ పార్వతి జడ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ టీ.వినయ్ క్రిష్ణారెడ్డి తలంబ్రాల బియ్యం పట్టు వస్త్రాలు సమర్పించారు. పార్వతి జడల రామలింగేశ్వరుల కల్యాణోత్సవం పిదప స్వామి అమ్మవార్లకు వేలాది మంది భక్తులు ఒడి బియ్యం సమర్పించారు. స్వామివారికి పాదుక మొక్కులను సమర్పించడంలో భక్తులు పోటీ పడ్డారు.

పోలీస్‌శాఖ భారీ బందోబస్తు..

కల్యాణోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ గతంలో ఎన్నడు లేని విధంగా 970 మంది పోలీస్ సిబ్బందితో అడుగడున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న స్థలం నిర్మాణంలో ఉండడంతో కళ్యాణస్థలం పక్క భాగంలో ఒడి బియ్యం కొబ్బరి కుడుకలు జాకెట్ ముక్కలు స్వామి అమ్మవార్లకు సమర్పించుకునే విధంగా సిద్ధం చేసినప్పటికీ స్థలం కొద్దిగా ఉండడంతో వేలాది మంది భక్తులు ఒడి బియ్యం సమర్పించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారికి పోలీసు వారు క్యూ లైన్‌లో పంపించే విధంగా చర్యలు తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై భారీగా వాహనాలు రావడంతో చెరువుగట్టు ఎల్లారెడ్డిగూడెం దారి ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

జనసంద్రంగా మారిన చెరువుగట్టు..

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఆదివారం తెల్లవారుజామున కావడంతో సెలవు రోజు ఉండడం వల్ల భక్తులు ఉదయం ఎనిమిది గంటల తర్వాత భారీగా తలంబ్రాలు సమర్పించుకునేందుకు వేల సంఖ్యలో రావడంతో గుట్ట పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. స్వామివారి ఉచిత దర్శనం చేసుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు పేర్కొంటున్నారు. స్వామివారి కల్యాణోత్సవంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీఓ జయ చంద్రరెడ్డి, డీఎస్పీ వీ.నర్సింహారెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జై బోలో తెలంగాణ సినీ డైరెక్టర్ ఎన్.శంకర్, గ్రామ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, దేవాదాయ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నవీన్, తహసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో యాదగిరిగౌడ్, ఆలయ సిబ్బంది తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్స్ ఇవ్వాలి

- బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మోటార్ సైకిల్స్ ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్త పోరాటం తప్పదని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణహెచ్చరించారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వెల్ఫేర్ బోర్డు కార్డు ఉన్న కార్మికుల అందరికీ మోటార్ సైకిల్ ఇస్తామని ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. మే 1న లక్ష మోటార్ సైకిల్ ఇస్తామని కార్మిక శాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కూడా ప్రకటించారు. 9 నెలలు గడిచిన నేటికి ఎలాంటి విధి విధానాలు రూపొందించలేదని, వెంటనే మోటార్ సైకిల్స్ ఇవ్వాలని కోరారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ పథకాలు రెట్టింపు చేయాలన్నారు. తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో 3 వేల 700 కోట్లు మూలుగుతున్న పెండింగ్ క్లెయిమ్స్‌ని క్లియర్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 54 వేల క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణాలు సహజ మరణాలు వివాహ ప్రసూతి కానుకలు ఇతర బెనిఫిట్స్‌కి ఇచ్చే నష్టపరిహారం పెంచాలని కోరారు. ఏ సమస్య పరిష్కరించాలని లేబర్ ఆఫీస్‌కి వెళ్ళిన ఖాళీ పోస్టులు ఉన్నాయని, పని భారం పెరిగిందని అధికారులు అంటున్నారని అందుకే ఖాళీగా ఉన్న ఏఎల్‌ఓ, ఏసీఎల్, డీసీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం కార్మికుల పేర్లు నమోదు చేయాలని, గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నరసింహ, బైరం దయానంద్, బీ. సైదులు, బీఎం. నాయుడు, పోలే సత్యనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి లు సల్వోజు సైదాచారి, వడ్డేపల్లి శంకర్, వరికుప్పల ముత్యాలు, పరుశురాం, కాశమ్మ ఏర్పుల జ్యోతి, కోదండ చరణ్, లక్ష్మయ్య, జగన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసీఆర్ యుద్ధం



- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసీఆర్ యుద్ధం చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గోరెంకలపల్లి గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రతి సంక్షేమ పథకం దేశమంతా అమలు చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రం కేసీఆర్ సంక్షేమ పథకాలను అనుసరిస్తుందని చెప్పారు. దేశంలోని మేధావులంతా దేశంలో కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రధాని అయితే దేశం బాగుపడుతుందని యావత్ భారత్ ప్రజానీకం విశ్వసిస్తుందన్నారు. గోరింకలపల్లి గ్రామంతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని చెప్పారు. గోరింకలపల్లి, మోదినిగూడెం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1 50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తకాగానే పనులు ప్రారంభిస్తామన్నరు. గోరెంకలపల్లి గ్రామంలోనే 39 మంది పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 40 లక్షలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు చెట్టుపల్లి జానయ్య, ప్రగడపు నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు శాసన మండలిలో ప్రస్తావిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు తక్షణమే పి ఆర్ సి కమిటీ ఏర్పాటు ఎన్నికలకు ముందే ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులుముదిరాజ్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా



అధ్యక్షుడు మాలోత్ దశరథనాయక్, బీసీ ఉపాధ్యాయ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి కొప్పోజు శ్రీనివాస్‌చారి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు నాగవల్లి ఉపేందర్, శ్రీనివాసయాదవ్, రాపోలు భాస్కర్, డాక్టర్ సత్యనారాయణ, రచ్చ వెంకటేశ్వర్లు, కోడి చంద్ర శేఖర్, కంధర బోయిన నాగరాజు, బీసీ సంక్షేమ సంఘ నాయకులు చేగొండి మురళియాదవ్, దాసరాజు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ పల్లి మండలం నక్కల పెంట తండా సర్పంచ్ కేతావత్తు రవీందర్, వార్డు సభ్యులు మూడవతో బాలతో పాటు 30 మంది, బాలాజీ నగర్ గ్రామ ఉపసర్పంచ్ మెగావత్ కవితా పాండులు పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులను, కార్యకర్తలకు, గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో 1 లక్ష 60 వేలు ఎకరాలకు సాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రూ .100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు బీమా చెక్కును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, నరసింహ, బస్సీలాల్, సర్పంచ్ నాగేష్, జటావత్ స్వామి నాయక్, గుండాల శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవికుమార్, మద్దిమడుగు కర్ణయ్య, కేతావత్ జబ్బార్, రామావత్ కిషన్, బొడ్డుపల్లి కృష్ణ, రహీం, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

- మ్యాట్ పై పోటీలు నిర్వహణ
- డే అండ్ నైట్ జరుగుతున్న పోటీలు
- భారీగా తరలిరానున్న క్రీడాకారులు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని తుంగతుర్తి గ్రామంలో శ్రీ స్వయంభూ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాలలో భాగంగా నేటి నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్‌పై జరిగే పోటీలకు మండలంలోని తుంగతుర్తి గ్రామం ముస్తాబవుతుంది. దానికి సంబంధించిన గ్రౌండ్‌ను కమిటీ సభ్యులు ఆదివారం పరిశీలించారు. డే అండ్ నైట్ జరిగే ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు రానున్నారు. దీనికి ఏర్పాట్లు భారీగా చేస్తున్నామని, అందరికి అన్ని వసతులు కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. నేటి నుంచి జరిగే కబడ్డీ పోటీలకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరువుతున్నందున అధిక సంఖ్యలో అభిమానులు, క్రీడాకారులు ప్రజలు రానున్నట్టు పేర్కొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.70,000, రెండవ బహుమతి 50,000, మూడవ బహుమతి 40,000, నాలుగవ బహుమతి 25,000 లు, ఐదవ బహుమతి 20,000 లు, ఆరవ బహుమతి 15,000లు, ఏడవ బహుమతి 12,000లు, ఎనిమిదవ బహుమతి 10,000 లు, తొమ్మిదవ బహుమతి 7,000 లు ప్రైజ్ మనీ, షీల్డులు బహుకరించడం జరుగు తుందని తెలిపారు. ఆయన వెంట స్థానికులు తదితరులున్నారు.

యోగాతో శారీరక, మానసికప్రశాంతత

నవతెలంగాణ-మిర్యాలగూడ



యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు యోగా గ్రాండ్ ప్రదర్శన నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు హాజరు కాగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాల వలన పిల్లల్లో శారీరక, మానసిక వత్తిడి తగ్గించి, చదువు పట్ల, ఇతర విషయాల పట్ల ఆసక్తిని పెంచుకుంటారన్నారు. ఆలోచన శక్తి కూడా పెరుగుతదని చెప్పారు. యోగా భారత సనాతన సంప్రదాయం అని, దానిని తర తరాలకు అందించాలనీ, ఇట్టి బృహత్తర మైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని, యోగా శిక్షకుడు టీ.వినోద్ చంద్రని అభినందించారు. మండల విద్యార్థి అధికారి ఎం.బాలాజీనాయక్ మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యాన్ని, స్కూల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డీ. రవినాయక్, ప్రజా వైద్యులు, సోషల్ ఆర్గనైజర్ ఎండీ. మునీర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేకే. జయరాజన్, గూడపూరి లక్ష్మణ్, పరంగి రాము, రవి నాయక్, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన సంపత్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామంలో జరుగుతున్న యూత్ క్రికెట్ పోటీలను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు సాదం సంపత్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, అధ్యక్షులు జటావత్ రవినాయక్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, స్థానిక సర్పంచ్ మెండే సైదులు, నరేష్‌నాయక్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాలు, నాయకులు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..ఇద్దరికి గాయాలు

- మృతుడు అమెరికా నుంచి వచ్చిన గుంటూరు వాసి
- అతివేగం, నిద్రమత్తే ప్రమాదానికి కారణం

నవతెలంగాణ-మిర్యాలగూడ



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెంది మరో ఇద్దరికి గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలంలో జరిగింది. మిర్యాలగూడ రూరల్ పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరుకు చెందిన నూర్ భాషా కమలహాసన్(36) అతని భార్య నూజాత్ ఫాతిమా గత కొంతకాలంగా అమెరికాలో నివాసం ఉంటున్నారు. శనివారం అర్ధరాత్రి హైదరాబాదు నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో దిగిన భార్యా భర్తలిద్దరూ తండ్రి నూర్ భాషా జానీ పాషా పంపిన కారులో డ్రైవర్ కరిముల్లాతో కలిసి గుంటూరుకు బయలుదేరారు. ఆదివారం తెల్లవారుజామున 7.15 గంటల సమయంలో గూడూరు శివారులోని సూర్యనారాయణ ఖాళీ స్థలంలో ఉన్న పోల్సును అతివేగంగా నిద్రమత్తులో ఢీకొట్టాడు. దీంతో కారులో ఉన్న నూర్ భాషా కమలహాసన్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా అతని భార్య నూజత్ ఫాతిమా, డ్రైవర్ కరీముల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్య నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మృతుడి తండ్రి నూర్ భాషా జానీ పాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నల్లగొండ జిల్లాలో ప్రతి ఒక్క జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మామిడి ప్రసాద్‌యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నల్లగొండ నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన వంగాల శ్రీనివాస్‌రెడ్డి, దండంపల్లి రవికుమార్‌గౌడ్‌లకు నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సౌకర్యాలను కల్పించే విధంగాకృషి చేస్తామన్నారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడం ద్వారా సంఘం అధ్యక్షులు, ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా వంగాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దండంపల్లి రవికుమార్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా చౌదోజు సైదాచారి, ఉపాధ్యక్షులుగా కంచనపల్లి శేఖర్, కృష్ణ, ఉబ్బని సైదులు, ఉయ్యాల లింగయ్య, కార్యదర్శులుగా పెద్దగోని మధు, లేదండ సత్యం, చింత యాదయ్య, పోగుల రమేష్, కోశాధికారిగా సోమ చంద్రశేఖర్, ఈసీ మెంబర్లుగా బైరోజు మహేష్, తక్కెలపల్లి శ్యామ్, పాలకూరి లింగస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు.

రెడ్డి సంఘం ఎన్నిక



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఔరవని గ్రామంలో ఆదివారం నూతన గ్రామశాఖ రెడ్డి సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసర్ల వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కాలం సుభాష్‌రెడ్డి, కార్యదర్శిగా కంచ రకుంట్ల గణేష్‌రెడ్డి, అదనపు కార్యదర్శిగా గుత్త వెంకట్‌రెడ్డి, సభ్యులుగా కాలం రవీందర్‌రెడ్డి, కాంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, ఎడ్ల యాదగిరిరెడ్డి ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-కేతేపల్లి



పురాతన ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్ కానుగు యాదగిరి అన్నారు. కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఉన్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయానికి ప్రభుత్వం ఆరున్నర కోట్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్‌రెడ్డికి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేతపల్లిలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, సురేష్, కేతేపల్లి ఎంపీటీసీ దాచేపల్లి నర్మదా నాగేశ్వరరావు, కాసన గోడు సర్పంచ్ చల్ల పూలమ్మ, కృష్ణారెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ కొండేటి సైదిరెడ్డి, శివాలయ ధర్మకర్తలు పాశం లలిత, ప్రభాకర్‌రెడ్డి, దర్శనపు లింగయ్య, ఉపసర్పంచ్ చిత్తలూరి గోపాల్, పాల చైర్మెన్ గోపిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం అప్రకటిత నిర్బంధాన్ని స్వేచ్ఛ హరిస్తూ ప్రజాస్వామిక వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తూ రైతులను కార్మిక ప్రయోజనాలను కాలరాస్తున్నది జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయకుండా మరింత కాలయాపన చేస్తుందని తెలిపారు. జిల్లావ్యాపంగా ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పూర్తి చేసి అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బీ.వెంకటరమణ, మందడి నరసింహారెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, పబ్బు వీరస్వామి, ఆర్. అంజాచారి, జీ.రామచంద్రన్, టీ.వెంకటేశ్వర్లు, బొలుగూరి నరసింహ, గిరి, రమ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమబహుమతి సాధించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి కుమార్తె షిరిన్‌రెడ్డి జాతీయస్థాయిలో జరిగిన ఓపెన్ కరాటే పోటీలలో మొదటి బహుమతి అందుకుంది. సిరీన్‌రెడ్డి ప్రథమ బహుమతి సాధించడం పట్ల ఆదివారం స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1997 -98 లో పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నార్కట్‌పల్లిలోని వివేరా హోటల్‌లో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ తమ గురువులైన పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆర్. లక్ష్మీ నరసింహారావు పూర్వ ఉపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్, కంచనపల్లి నారాయణ, లింగాచారిలను సన్మానించారు. అనంతరం పూర్వవిద్యార్థి మేడబోయిన మల్లేష్ మాట్లాడుతూ ఉరుమడ్ల హైస్కూల్లో 1997- 98 బ్యాచ్ 25 సంవత్సరాల క్రితం విడిపోయి ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆర్.లక్ష్మీనరసింహారావు, పూర్వ ఉపాధ్యాయులుకుకుడాల గోవర్ధన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కంచనపెల్లి నారాయణ, విద్యార్థులు పల్లపు బుద్ధుడు, కుంభం ప్రభాకర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నర్సింహ, ఉయ్యాల చంద్రశేఖర్ , ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజినీర్ ఐతరాజు లక్ష్మణ్, పొలగోని నరేష్ ,గోపగోని మహేశ్వరి, ఉయ్యాల సంధ్యారాణి, సంపూర్ణ, వసంత అనిత, మంగమ్మ జక్కలి ఐలయ్య, రాజు, సుంకరి వెంకన్న, ఉయ్యాల సైదులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలపై వినతి

నవతెలంగాణ-నకిరేకల్

ఐకేపీ వివో ఎలా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీవోఏ జిల్లా గౌరవ అధక్షులు సిలువేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో వివోఏ జిల్లా అధ్యక్షురాలు సిలివేరు సుధారాణి, ప్రతినిధులు తారకమ్మ, సావిత్రి, లలిత, బాలకృష్ణ, బండి నాగమ్మ, గద్దపాటి నగేష్, సుజాత, శ్రీలత, వనజ ఉన్నారు.

ముస్కు సత్తమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు ముసుకు సత్తిరెడ్డి సతీమణి ముసుకు సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్‌రెడ్డి, రామన్నపేట మండల అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, కనుకుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల నర్సింహ, సామ సురేందర్ రెడ్డి, యాస మహేశ్వర్‌రెడ్డి, కనుకుంట్ల వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక మార్కెట్ యార్డు నందు జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ సలహాదారుడు పసునూరి యుగంధరరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన సుమారు రెండు మూడు వందల మందికిపైగా వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ, రైబాస అధ్యక్షుడు కేశని లింగారెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దసురు నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు భీమ్ సింగ్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ధనుంజయ, డాక్టర్లు నికిత, స్వప్న, మనోచర, తీర్థారని, తదితర ప్రజలు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

జాజిరెడ్డిగూడెం మండల ఎలక్ట్రీషియన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రానికి చెందిన కొప్పుజు శ్రీనివాస్ సీనియర్ ఎలక్ట్రీషియన్ ఇటీవల మృతి చెందాడు.వారి కుటుంబానికి ఆ సంఘం మండల అధ్యక్షుడు భైరబోయిన భూమయ్య ఆర్థికసాయం



అందజేశారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ మండల కమిటీ సభ్యులు నలుగురు రవి, మంచాల అనిల్,పొట్టపాక సైదులు, నర్సింగ ఎల్లయ్య, కుమ్మ కృష్ణమూర్తి, నోముల లవకుమార్,భైరిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

సోమవారం 30 జనవరి 2023

ఘనంగా పాదూరి శశికాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల

దురాజ్‌పల్లిలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాథ వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో పిడమర్తి వేణు ఆధ్వర్యంలో పాదూరి శశికాంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ శశికాంత్‌రెడ్డికి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వారిని వారి కుటుంబాన్ని క్షేమంగా కాపా డాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారమళ్ళశ్యాం, వల్లపు దాసుఅనిల్, తాడి ప్రభాకర్, కిషోర్, పిడమర్తి రాహుల్, అభిషేక్, టోని ఆశ్రమ నిర్వాహకులు వనజ తదితరులు పాల్గొన్నారు.



ఆలయాలకు వెండిగిన్నెలు బహూకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, శ్రీ విజయదుర్గాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలకు ప్రముఖ వ్యాపారవేత్త పోతుగంటి నాగేశ్వరరావు సుమారు 12 వేల రూపాయల విలువ కలిగిన వెండి గిన్నెలను ఆదివారం విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్లు రాచకొండ రామకోటేశ్వరరావు,కొణతం ఆదిరెడ్డి, ఆలయపూజారులు ఉగ్రదండి ప్రసాద్‌శర్మ, మెలుగు శ్రీనివాసచార్యులు, ఇరువంటి శ్రీనివాస్‌శాస్త్రి, పోతుగంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా భిక్షం,నాగయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి





మండలకేంద్రంలోని డీజీఆర్ఎం డిగ్రీ కళాశాలలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి.మున్నూరుకాపు సంఘం తుంగతుర్తి అధ్యక్షులుగా ఎల్లబోయిన భిక్షం,ప్రధానకార్యదర్శిగా ఎర్రనాగయ్య, గౌరవాధ్యక్షులుగా కాసం మల్లయ్య,గౌరవ సలహాదారులుగా కోల వెంకట్రామనర్సయ్య, శేరిసూర్య ప్రకాష్, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా గుజ్జవేణు, పెద్దబోయిన అజయ్,పప్పులవెంకన్న, కోశాధికారిగా గుజ్జభాస్కర్, కార్యదర్శులుగా ప్రకాశం, నరేందర్, రమేష్, కార్యవర్గ సభ్యులుగా తడకమల్లసురేష్, తోట వెంకటేశ్వర్లు, బండి యాకయ్య, సైదులు, భగవాన్, సోమయ్య, రాంబాబు, నాగరాజు, నాగయ్య, కిరణ్, శివ,వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఎల్లబోయిన భిక్షం మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కమిటీ సభ్యుల సహకారంతో కృషి చేస్తామని వాగ్దానం చేశారు.తమ మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

టగ్ ఆఫ్ వార్ జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



టగ్ ఆఫ్ వార్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కార్యదర్శిగా కలంచర్ల లింగయ్యయాదవ్,ఉపాధ్యక్షులుగా సతీష్,సౌనయ్య, కమిటీసభ్యులుగా నవీన్, సతీష్, లింగయ్యలను ఎంపిక చేశారు.ఈ మేరకు ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా అయూబ్‌ఖాన్, బ్రహ్మ నందం,జానకిరామ్ సూర్యాపేట జిల్లా డీఎస్‌డీఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ కమిటీ 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ టగ్‌ఆఫ్‌వార్ అనేది ప్రపంచవ్యాప్తంగా జరిగే పోటీ క్రీడ,సుదీర్ఘమైన పురాతనచరిత్రను కలిగి ఉందన్నారు.టగ్ ఆఫ్ వార్ క్రీడను జిల్లావ్యాప్తంగా అభివృద్ధి పరుస్తూ జనాదరణ పొందే విధంగా చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఐలయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఎల్లాంల ఐలయ్య యాదవ్ గొర్రెల మందలోకి రాత్రి కొన్ని కుక్కలు జొరబడి 17 గొర్రెలను చంపాయి..నాలుగు గొర్రెలు అనారోగ్యంతో ఉన్నాయి.దీంతో వెలిశాల గ్రామాన్ని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్యను ఎల్లాంల ఐలయ్యను పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ గొర్రెల విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందన్నారు.ఐలయ్యకు ప్రభుత్వం రూ.2 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం తిరుమలగిరి మండల కార్యదర్శి కడారి లింగయ్య,వెలిశాల గ్రామ సర్పంచ్ ఆకులవీరయ్య, కడారికుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు బడ్జెట్ కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులసమావేశం రాంప్రభు నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో నిర్వహించే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటివరకు బీసీలకు స్వయం సహాయక రుణాలు గాని, చేతివృత్తులు, కులవృత్తులు చేసుకునే వారికి ఎటువంటి ఆర్థికసహాయ సహకారాలు అందించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.చాలామంది బీసీ యువకులు ఉద్యోగ అవకాశాలు రాక,వాళ్ల కాళ్ల మీద వాళ్లు స్థిరపడడం కోసం వ్యాపారాలు పెట్టుకుంటామంటే ఆర్థిక స్తోమత లేక వారు ఆ ఆలోచనను వెనక్కు తీసుకుంటున్నారన్నారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరారు.అదేవిధంగా త్వరలో దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బస్సుయాత్ర చేపడ్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, అంబటి మహేష్‌గౌడ్, షీలా ఉపేందర్‌గౌడ్, కాసాని శ్యాముయాదవ్, చిలకల ప్రకాష్‌యాదవ్, ముత్తినేని అంజయ్య, తాళ్లపల్లి లింగయ్య, ఉపేందర్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అనాథలకు బియ్యం, బెడ్‌షీట్స్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సీతారాంపురం అనాథాశ్రమంలో దాత లయన్ హరికిషన్‌రెడ్డి కోఆర్డినేటర్ 320 సహాయంతో అనాథలకు బెడ్‌షీట్స్, 50 కేజీల రైస్‌బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య మాట్లాడుతూ పేదవారికి సేవ చేయడంలో, ఆర్థికసాయం అందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హరికిషన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, ట్రెజరర్ సురేష్‌కుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డి సి లయన్ కృష్ణమాచారి, లయన్ సుందర్ పాల్గొన్నారు.

గౌడబంధును అమలు చేయాలి

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్ర ప్రభుత్వం గౌడకులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం గౌడబంధును వెంటనే అమలు చేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరు నారాయణగౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖ ద్వారా గౌడకులస్తులు తరతరాల నుండి శిస్తురూపంలో ఆదాయం కల్పిస్తున్న గౌడకులస్తులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు.అధిక జనాభా కలిగిన గౌడకులస్తులకు ప్రభుత్వబడ్జెట్‌లో రూ.500 వేల కోట్లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రమాదవశాత్తు మరణించిన వారికుటుంబసభ్యులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను 15 రోజుల లోపు అందించాలని, పించన్లను రూ.5 వేలకు పెంచాలని కోరారు. నాటి ఐక్య పోరాటాలు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, ధర్మభిక్షం, తొట్ల మన్సూర్ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని హక్కులను సాధించుకోవాలని కోరారు.వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్, మండలఅధ్యక్షులు పులుసు లింగమల్లయ్యగౌడ్,గౌడనాయకులు గుండగాని రాములుగౌడ్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, బత్తుల సాయిలుగౌడ్, తండుసత్యనారాయణ గౌడ్, ఆకుల ఉప్పలయ్యగౌడ్, లింగాల సతీష్‌గౌడ్,రేసు రాములుగౌడ్, కప్పలరామ్మూర్తిగౌడ్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి

ఓం నమో భగవతే సూర్యాయ నమః అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఆదివారం నిర్వహించారు.ఉషా పద్మినీ ఛాయా సమేత శ్రీనారాయణస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

టోర్నమెంట్ల నిర్వహణతో ఉమ్మడిజిల్లాలో చెస్ క్రీడావ్యాప్తి

- ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహాదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టోర్నమెంట్ల నిర్వహణతో చెస్ క్రీడావ్యాప్తికి ఎంతో దోహదపడుతుందని సుధాకర్ పీవీసీఎండి, సుధా బ్యాంకు ఛైర్మెన్ మీలామహాదేవ్ అన్నారు.స్వర్గీయ మీలా సత్యనారాయణ సంస్మరణార్థం ఆదివారం స్థానిక పబ్లిక్‌క్లబ్‌లో చదరంగం పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు,సుధా బ్యాంకు యండి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా 150 మంది బాలబాలికలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు.జిల్లాలో చెస్ క్రీడావ్యాప్తికి ఎంతో దోహదపడుతుందని చెప్పారు.మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్, విశిష్టఅతిథి పెద్దిరెడ్డి రాజా మాట్లాడుతూ గతంలో తాను మీలా సత్యనారాయణతో కలిసి రాష్ట్రస్థాయి క్రీడా ఉత్సవాలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.ఇదే కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పారుపల్లి చంద్రశేఖర్ జిల్లాలో చెస్ క్రీడ కార్యకలాపాలను తమ సంస్థ చేపట్టిన ఎన్నో చెస్ క్రీడల వివరాలను వివరించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి వలపట్ల దయానంద్ రచించిన చదరంగంపై పాటను ప్రముఖ గాయకుడు వెన్నెల నాగరాజు పాడి వినిపించారు.ఈ టోర్నమెంట్‌లోనూ ను మీలా మహదేవ్,పెద్దిరెడ్డి రాజా చెస్ చదరంగంలో మొదటి ఎత్తు వేసి లాంఛనంగా ప్రారంభించారు.వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన బాలబాలికలకు కోచులకు తల్లిదండ్రులకు అసోసియేషన్ చక్కని భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో నర్సింహారావు,మురళి, కర్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

- ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ అన్నారు.చిలుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో జరిగిన లయన్స్ క్లబ్ రీజినల్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.లయన్స్ క్లబ్ వారు చేసే ప్రతి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని తెలిపారు. ఇలాగే మరిన్ని ఇంకెన్నో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్‌చంద్ర,బండారురాజా, గండూరి కృపాకర్, మీలా మహాదేవ్,పెద్దిరెడ్డి గణేష్, ఇరిగి కొటేశ్వరి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, చిలుముల సునీల్‌రెడ్డి, పటేల్ నర్సింహారెడ్డి, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రయివేట్ విద్యుత్ ఎలక్ట్రిషన్ల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్నంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రయివేట్ ఎలక్ట్రిషన్ల నియోజకవర్గం మూడవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తరఫున ప్రయివేట్ విద్యుత్ ఎలక్ట్రిషన్ సర్వేనెంబర్ పరిష్కరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాకుండా ప్రయివేట్ బీమా సౌకర్యం కల్పించడానికి సహకరిస్తానన్నారు. అదేవిధంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి బీమా కల్పిస్తుందని తెలిపారు. విద్యుత్ ఎలక్ట్రిషన్లు ప్రమాద అంచున పని చేస్తున్నారని, బీమా వారికి అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమాలు నియోజకవర్గం కార్మిక సంఘం నాయకుడు పచ్చిపాల ఉపేందర్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జక్కులనాగేశ్వరరావు, ప్రయివేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్రంలో ప్రయివేట్ ఎలక్ట్రికల్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ జిల్లా ఉపాధ్యక్షులు మండాది సైదులు, మండల అధ్యక్షులు ప్రధాని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో జరిగిన తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ మూడవ ప్రాంతీయ మహాసభకు మండలం నుండి ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మందపాటి సైదారాజు, మండల ప్రధాన కార్యదర్శి మండాది సైదులు, కోశాధికారి మేకపోతుల నాగయ్య గౌడ్, సహాయ కార్యదర్శి బాజోజు తిరుపతచారి, గౌరవ అధ్యక్షులు పెండెం కాశయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై ర్యాలీ

నవతెలంగాణ-గరిడేపల్లి



పోస్టల్‌శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మండల కేంద్రంలోని ఉపతపాలా కార్యాలయం వద్ద నుండి పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ ధారవత్ చందు లాల్‌నాయక్, మెయిల్ వర్సల్ గొల్లపల్లి కోటయ్య మాట్లాడుతూ పోస్టల్‌శాఖ అందేంచే పథకాలైన పిఎల్ఐ, ఆర్పీఎల్ఐలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుందని, ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటితో పాటు పొదుపు పథకాలైన ఆర్డీ, ఎస్బి, ఎస్ఎస్ఏ, టీడీ, సీనియర్ సిటిజన్, ఎన్ఎస్సీ, ఏంఐఎస్ పథకాలకు కేంద్ర ప్రభుత్వం భారీగా వడ్డీ రేట్లు పెంచినందున ప్రతి ఒక్కరూ పోస్టల్ పథకాల్లో చేరాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎంలు నరేష్, వీరాంజనేయులు, బీపీఎంలు పుల్లయ్య, నాగరాజు, రాము, శ్రీయాంక, రాంబాబు, ఎబిపియంలు మహబూబ్ బాషా, వెంకతాచారి, ఎస్‌కే. సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రముఖ సినీ హీరో డాక్టర్ తల్వార్ సుమన్ చేతుల మీదుగా టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు నడు స్తున్నారన్నారు.దీంతో ఆర్టీసీ లాభాల వైపు పయని స్తుందన్నారు.ఉద్యోగులు సంస్థ అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వం కూడా మానవీయ కోణంలో పరిష్కార మార్గాలు చూడాలని కోరారు.టీఎస్ఆర్టీసీ మరొక అద్భుతమైన కార్యక్రమం సామాన్య ప్రజలకు సహితం వారి సామగ్రిని మరొక చోటుకు తరలించేందుకు కార్గో సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. అదేవిధంగా అనేక రాయితీలతో సామాన్య ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తుందన్నారు.అటువంటి సంస్థకు తాను రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఉండడాన్ని గర్వపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శి ముత్తినేని హనుమంతు, ప్రచార కార్యదర్శి కామగాని సురంభ, సినీ నిర్మాత చందర్‌గౌడ్, గౌడ విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్,వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆలకుంట్ల ఎల్లయ్య, కే. పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బ్లడ్‌క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట



పద్మశాలి యువజన విభాగం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు.ఆదివారం స్థానిక ఏపూరు బస్టాండ్ వద్ద గల ఎస్‌బీఐ బ్యాంకు ఎదురుగా పద్మశాలి యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత బ్లడ్ చెకప్‌క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.పద్మశాలి యువజన సంఘం, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ సంద ర్భంగా పలువురు స్థానిక ప్రజలకు రక్తపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ పెండెం చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నేరెళ్ళ మధుగౌడ్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర,పద్మశాలిసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లే సత్యనారాయణ,అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇన్‌చార్జి గంజి రామ్‌చరణ్,బీఆర్ఎస్ అధ్యక్షులు ఖమ్మం పాటి రేణుబాబు, వాసవిక్లబ్ రాచకొండ శ్రీనివాస్, ఖమ్మంపాటి రాంబాబు, ఉపేంద్రాచారి, కార్యక్రమ నిర్వాహకులు పున్న వెంకన్న, వల్దాస్ జగదీశ్, కొంగరి ఉపేందర్ పాల్గొన్నారు.

యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి

నవతెలంగాణ-సూర్యాపేట

యాదవులు అన్ని రంగాలలోనూ రాణించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ ఛైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు.ఆదివారం స్థానిక సంగీత ఏసీ ఫంక్షన్‌హాల్‌లో యాదవ విద్యావంతులు వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ రాజకీయ, సంస్కృతి చరిత్ర నూతన సంవత్సరక్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.యాదవులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు.యాదవ కులస్తుల సంక్షేమానికి తనవంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు.ఐక్యంగా ఉండి యాదవ కులస్తులు తమహక్కులను సాధించుకోవాలన్నారు.విద్యార్థులు ఉన్నతలక్ష్యాలు సాధించాలన్నారు.అన్ని రంగాలలో యాదవుల అభివృద్ధికి తనవంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.రాజకీయాల్లో యాదవులు అనుచరులుగా కాదు సహచరులుగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జానయ్యయాదవ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలేబోయిన నర్సయ్యయాదవ్, తోట శ్రీనివాస్ యాదవ్, మర్యాదఉపేందర్‌యాదవ్, వజ్జె వీరయ్యయాదవ్, ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు అండగా జనచైతన్య ట్రస్ట్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని పేద కుటుంబాలకు అండగా జన చైతన్య ట్రస్ట్ ఉంటూ వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని జనచైతన్య ట్రస్ట్ ఫౌండర్ పినపరాళ్ల వంశీ, అధ్యక్షుడు పారా సాయి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని ఎనిమిదో వార్డులో నివాసం ఉంటున్న జానీగా పిచ్చయ్య, నాగమ్మ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వారికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్టు తెలిపారు. పట్టణ పరిధిలోని పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ట్రస్టు తమ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్, కార్యదర్శి దగ్గుపాటి రమేష్, ఎం.రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సాయి తేక్వాండో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు కలర్ బెల్ట్ ఎగ్జామినేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్, శ్రీ గాయత్రి కళాశాల కరస్పాండెంట్ సుభాశ్‌రెడ్డి, ఉడుగు రమేశ్‌గౌడ్, కోచ్ నందగిరి శివసాయి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మట్టిని అక్రమ తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మట్టిని అక్రమంగా తరలిస్తున్న అడ్డుకున్న సంఘటన మండలపరిధిలోని గౌస్‌నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజులుగా గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా గార్లకుంటలో అక్రమంగా మట్టిని తరలి స్తున్న విషయం తెలుసుకొని గ్రామ స్తులు ఆదివారం టిప్పర్లను అడ్డుకున్నారు.టిప్పర్లను అడ్డుకున్న వారిలో గడ సందుల కృష్ణ, గడసంద్ర హరీష్, గడసందుల సురేష్, గడసందుల రవీందర్, భూష బోయిన మహేష్, నల్లమాసు ప్రసాద్, గడసందల శ్రీను, రాగిరి కృష్ణ ఉన్నారు.



నరేంద్రమోడీ బినామీ కంపెనీ ఆధాని

● ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్

విదేశాలలో ఉండే ప్రముఖులను, ప్రధానులను కలిసినప్పుడు ప్రధాని మోడీ వెంట ఏ ఒక్క అధికారి ఉండరని కేవలం ఆధాని, అబానీలు మాత్రమే ఉంటారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌ను ఆమె ప్రారంభించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడారు.నరేంద్ర మోడీ విదేశీ పర్యటన చేసినప్పుడు కేంద్రమంత్రికి సంబంధించిన ఏ ఒక్క అధికారి ఉండడని, రక్షణ శాఖ మంత్రి ఉండడని, కేంద్ర క్యాబినెట్ మినిస్టర్ ఉండడని, కేవలం ఆధాని మాత్రమే ఉంటారని మండిపడ్డారు.దొంగ చాటు ఒప్పందాల కోసం వీరిద్దరే ఉంటారన్నారు.ఆధాని ఒక్కడే దొంగ కాదు అని ఆదాని వెనుక ముసుగు వేసుకున్న దొంగ నరేంద్రమోడీ అని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ ఈ దేశాన్ని భ్రష్టు పట్టే ప్రయత్నం బీజేపీ చేస్తుందన్నారు.సీఎం కేసీఆర్ పట్టణాలలో కాకుండా పల్లెలో కూడా దవాఖానలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మండలంలో ఉన్న సబ్‌సెంటర్‌లను అభివృద్ధి చేస్తూ డాక్టర్లను కూడా రిక్రూమెంట్ చేస్తున్నారన్నారు.గ్రామాలలో ఉండే ఉప కేంద్రాలకు కూడా డాక్టర్లను నియమించే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నారని తెలిపారు.పల్లెల్లో దావకానాలు ఏర్పాటు చేసి అక్కడ ఒక డాక్టర్‌ను,ఇద్దరూ ఏఎన్ఎంలను, అసిస్టెంట్లను నియమిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో వైద్యం పొందే విధంగా వెసులుబాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.ఆలేరు నియోజకవర్గం నాలుగు సబ్‌సెంటర్‌లకు భవనాలు నిర్మించడానికి రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.గ్రామాలలో నిర్వహించబోతున్న ఉపకేంద్రాలలో పరీక్షలు చేసుకోవడానికి అవకాశాలు ఏర్పడతాయని సూచించారు.ఆలేరు నియోజకవర్గానికి 17 ఉపకేంద్రాలు మంజూరయ్యాయని సూచించారు.ఒక్కో ఉపకేంద్రానికి రూ.20 లక్షలు,భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు.అందులో ఒక వెయిటింగ్ హాల్,డాక్టరు, నర్సులు కూర్చోవడానికి ఒక గది కన్సల్టేషన్ రూమ్,దాంతో పాటు రెండు టాయిలెట్లుగదులను కూడా నిర్మాణం చేయబోతుందన్నారు.ఇలాంటి అవకాశం చూపించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి,మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షుడు వడ్ల శోభన్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగా స్వామి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశం విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండల్, వార్డు సభ్యులు తోడేటి నరేందర్, జంగా పరశురాములు, నాయకులు రమేష్ ,శంకరయ్య ,మురళి, సిద్దులు. రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

పశుమిత్రలకు కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ-భువనగిరి

పశుమిత్రలకు కనీసవేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరి మల్లేశం,కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పశుమిత్రల సమస్యలపై స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా సదస్సు పశుమిత్ర వరలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.పశువైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న పశుమిత్ర పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు ఎలాంటి పారితోషకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేయించుకుంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది పశు మిత్రలు ఎనిమిదేండ్ల నుండి సేవలు అందిస్తున్నారన్నారు.ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారన్నారు.వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశు మిత్రలుగా నియమించారన్నారు.వీరికి తన ఊరుతో పాటు సబ్‌సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక సేవలు అందిస్తున్నారన్నారు.వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికం లేకుండా పశుమిత్రలతో వెట్టి చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు.వీరికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయం చేయాలని కోరారు.

పశుమిత్రల నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నూతన జిల్లా గౌరవాధ్యక్షులుగా కల్లూరి మల్లేశం, అధ్యక్ష,కార్యదర్శులుగా వరలక్ష్మీ, బోడ ఉదయ భాగ్య, ఉపాధ్యక్షులుగా శ్రీలత, కావ్య, లత, స్వప్న,సహాయకార్యదర్శులుగా అనిత,శిరీష, మనిష,సంధ్య సోషల్‌మీడియా ఇన్‌చార్జి నవనీతలతో పాటు 23 మందితో కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పశుమిత్రలు కవిత, అనిత, బబిత, రామానుజ, మమత, జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అలీసాహెబ్ గుట్టను పర్యాటకకేంద్రంగా అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

పట్టణకేంద్రంలోని అతి పురాతమైన మౌలాలి ఖిల్లా అయిన అలీ సాహెబ్ గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఉన్న అలీసాహెబ్‌గుట్టను స్థానిక నాయకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అది సాహెబ్ గుట్ట రామన్నపేటకే గౌరవంగా ఉంటుందని, దానిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు.ఇప్పటికే గుట్టపైకి రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించామన్నారు.వచ్చే నెలలో జరిగే ఉర్సు ఉత్సవాల్లోపు ఖిల్లాకు కావాల్సిన మరమ్మతులను పూర్తి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు పోతరాజు సాయికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గురిగే నర్సింహ,ఎండి అమేర్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు నీలదయాకర్, రామ్ శివకుమార్, బొడ్డుఅల్లయ్య, మిర్జా ఇనాయతుల్ల బేగ్,అస్లామ్‌భేగ్, ఎండి.నాసర్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, ఆవుల శ్రీధర్, బొలుగుల కృష్ణ, వంగాల యాదయ్య, బోళ్ళం సతీష్, సల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మఫ్టీలో ఉన్న పోలీసులపై తండావాసుల దాడి



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలో పోలీసులపై శనివారం రాత్రి ప్యారారం ఆవాసం గద్దరాళ్లతండాలో చోటుచేసుకుంది.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈనెల 23న మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రికి చెందిన వినాయక వైన్స్ వద్దఇటీవల దుండగులు బైక్‌పై వచ్చి తుపాకీ చూపించి రూ.2 లక్షలు చోరీ ఘటనలో గద్దరాళ్లతండాకు చెందిన భూక్యాచంద్‌నాయక్, దుండగుల్లో ఒకరికి ఆశ్రయం కల్పించాడని అనుమానంతో శనివారం అర్ధరాత్రి సమయంలో అనుమానితుని విచారించేందుకు తీసుకువెళ్ళడం కోసం వచ్చిన డీఐ కిరణ్‌కుమార్‌అల్వాల్, ఎస్సై మునీందర్ శామీర్‌పేట్, ఎస్సై సత్యనారాయణ మేడ్చల్, మూడుచింతలపల్లి పోలీసులను తండా వాసులు కట్టెలతో కొట్టి గాయపరిచారు.విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

బాధితుడు వివరణ...అర్ధరాత్రి సమయంలో ఇటుక కావాలని వచ్చి కారులోకి లాక్కెళ్లడంతో దొంగలు అన్న అనుమానంతో కేకలు వేశానని తెలిపాడు.

స్త్రీ వంటింటికి పరిమితం కారాదు

● పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్త్రీ అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ వి సంధ్య అన్నారు.మండలకేంద్రంలో ఆదివారం టీఎన్జీవో భవన్లో ప్రగతిశీల మహిళా సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్య హాజరై మాట్లాడుతూ మనదేశంలో స్త్రీని ఇప్పటికే ఒక బానిస గా, యంత్రంగా చూస్తున్నారని పేర్కొన్నారు.వేదికల మీద పాలకులు స్త్రీకి సమాన హక్కులను మాట్లాడుతారని, నిజ జీవితంలో స్త్రీని వంటింటికే పరిమితం చేస్తూ మనుధర్మన్ని అమలు చేస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలపై ఎన్నో లైంగికదాడులు, అకృత్యాలు జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తెచ్చినా మహిళా బిల్లును చట్టసభల్లో పెడతామని హామీలు గుప్పించారని, అమలు మాత్రం జరగలేదన్నారు.సభకు ముందు జిల్లా అధ్యక్షురాలు మాలోతు సుగుణ జెండా ఆవిష్కరించారు. మాలోతు సుగుణ ,గడ్డం మంజుల, కళ్లెపు నీలమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇక్కిరి మాధవి, మామిడాల లక్ష్మీ, కళ్లెపు గాలమ్మ ,కొంగరి యాదమ్మ ,ఎల్లమ్మ , నల్ల ఎల్లమ్మ ,ఒడిచర్ల సత్యమ్మ ,భూపెల్లి సువార్త తదితరులు పాల్గొన్నారు.



అంశాల స్వామి నేటి యువతకు స్ఫూర్తి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అంశాల స్వామి నేటి యువత స్ఫూర్తి అని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ స్వామి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నేటి సమాజంలో కొందరు తమకు తాముగా వికలాంగులుగా మిగిలిపోతున్నారన్నారు.అంశాల స్వామి అంగవైకల్యంగా ఉన్నప్పటికీ కూడా తన స్వార్థం కోసం కాకుండా సమాజం కోసం, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ రక్కసి నిర్మూలన కోసం నిరంతరం పాటుపడ్డాడన్నారు.సమాజ సేవ చెప్పుకునే అంత గొప్పగా ఆయన పోరాటం కొనసాగిందన్నారు.మానసికంగా ఎంతో బలంగా ఉంటూ, ఫ్లోరైడ్ నిర్మూలన ఉద్యమాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లాడన్నారు.



సదరం స్లాట్ వెంటనే ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

అన్ని జిల్లాల్లో సదరం స్లాట్లు ప్రకటిస్తుంటే మన జిల్లాలో ఇంకా ప్రకటించకపోవడంతో బాధాకరమని వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ ధరణికోటనర్సింహ, గుజ్జ అశోక్ అన్నారు.శనివారం వారు జిల్లా ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ చిన్ననాయక్, డీఆర్‌డీఏ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వికలాంగులు రెన్యువల్ కొత్త సదరం సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రాల వద్దకు ప్రతిరోజు తిరుగుతున్నారన్నారు.కావున వెంటనే సదరం స్లాట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతినెలా నాలుగు క్యాంపులు ఏర్పాటు చేయాలని, క్యాంపులో 40 మంది చొప్పున ఉండే విధంగా చూడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన డైరెక్టర్లు మచ్చ ఉపేందర్, బండ జహంగీర్ ఉన్నారు.



ఎస్‌డీఎఫ్ నిధులతో డ్రయినేజీ నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని 9వ వార్డులో, రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఎస్‌డీఎఫ్ నిధులతో చింతకింది రాములు ఇంటి నుండి సబ్బని సుభాష్ ఇంటి వరకు డ్రయినేజీ నిర్మాణపనులు 9వ వార్డు కౌన్సిలర్ మోర్తాల సునీత రమణారెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గట్టురాజు, బొమ్మెళ్ల రాజుకుమార్, సబ్బాని సుభాష్, కృష్ణ శాస్త్రి, కంకల బాలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కౌలురైతు కుటుంబానికి అండగా నిలిచిన వాట్సాప్ గ్రూప్

నవతెలంగాణ-మోత్కూరు

పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు వెళ్లకపోవడంతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఓ కౌలు రైతు కుటుంబానికి 'మన మోత్కూర్' వాట్సప్ గ్రూప్ అండగా నిలిచింది.మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు బీసు నాగరాజు తనకున్న కొద్దిపాటి భూమితో పాటు మరికొంత భూమి కౌలుకు తీసుకుని సాగు చేయగా దిగుబడి రాక అప్పులపాలయ్యాడు.అప్పులు తీరే మార్గం లేక మనస్థాపం చెంది గత నెల కింద ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.ఆ కుటుంబ పరిస్థితికి చలించిపోయి మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు రూ.32 వేలు, కొండాపురం,జామ చెట్లబావి గ్రామస్తులు రూ.64,400 సాయం అందజేయగా దహనసంస్కారాలకు రూ.36,400 అందించారు.మిగతా రూ. 60 వేలను పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను ఆదివారం కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ చేతుల మీదుగా మృతుని భార్య అనితకు అందజేశారు. రైతు కుటుంబానికి అండగా నిలవడం పట్ల పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న , కోమటి మత్స్యగిరి, బీసు రాంబాబు, మడిపల్లి కిరణ్, కోమటి జనార్ధన్ , గ్రామస్తులు బీసు రవి, బాలగోని శీను, కృష్ణ, నర్సయ్య, సోమయ్య, బీసు శ్రీను , నీల వెంకన్న, రామనర్సయ్య, బీసు సాయి, మన్నె వెంకటయ్య, నిమ్మల శ్రీను, అవిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల నాలుగో సీజన్ ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, కలకుంట్ల లోకేష్, భీమ గాని ప్రభు, కాసుల భాస్కర్ , బజరంగ్దళ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

31న ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట నిర్వహణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 31వ తేదీ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్టు ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కె.నవీన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికధరకు వేలం పాట పాడిన వారికి వాహనాలు ఇవ్వనున్నట్టు, ఒకటి హ్యుందాయి ఎక్సెంట్ కార్లు, అశోక్ లేలాండ్, దోస్త్ ట్రాలీ ఆటో వాహనాలు కొనుగోలు చేయాలనుకున్న వారు 50శాతం ఈఎండి రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.వేలంపాటలో వాహనాలు దక్కించుకున్న వారు మొత్తం డబ్బులు జీఎస్టీతో కలిపి చలానారూపంలో అదే రోజు చెల్లించాలని కోరారు. ఆసక్తి కలవారు భువనగిరి ఎక్సైజ్ కార్యాలయంలో జనవరి 31న పాల్గొనాలన్నారు.ఎక్సైజ్‌కార్యాలయంలో 50 శాతం ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.పూర్తి వివరాలకు 9440902635 , ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డిని సంప్రదించాలని కోరారు.



పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయాలి

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు నియోజకవర్గ కేంద్రంలో ఉచితంగా శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో డీవైఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం వల్ల నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు.పోటీ పరీక్షల కోసం యువత హైదరాబాదులోనే ప్రయివేటుకోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.పట్టణాలకు వెళ్లి శిక్షణ తీసుకునే స్తోమత లేక మధ్యలోనే శిక్షణ పొందలేక కుటుంబభారంతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామాల్లోని యువత శిక్షణ తీసుకోవడానికి ఇబ్బందులుపడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రాల్లో ఉచిత పోటీ పరీక్షల శిక్షణాకేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.మునుగోడు నియోజకవర్గ పరిధిలో చౌటుప్పల్ కేంద్రంగా ఉచిత శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు ధనంజి, తుపాకులసాయి, పొట్ట దుర్గాప్రసాద్, అనీష్, మధు, వినయ్, లింగస్వామి, యాదగిరి, రాజేష్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.




అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.3 కోట్ల అభివృద్ధిపనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లచ్చమ్మగూడెం రూ.75 లక్షలు,చిల్లాపురం రూ.55 లక్షలు, వావిళ్ళపల్లి రూ.50 లక్షలు, జనగాం రూ. 60లక్షలు, కొత్తగూడెం రూ. 60 లక్షలు అండర్‌గ్రౌండ్‌డ్రయినేజీ, సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుప్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, సర్పంచులు అలివేలు, పాపయ్య, సుశీలమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మి, తోటి జంగయ్య, దోనూరు శ్రావణి, ఎంపీడీఓ రాములు పాల్గొన్నారు.



రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-మోత్కూరు

రైతులు అధిక ఆదాయం వచ్చే లాభసాటి పంటలపై దృష్టి సారించాలని, తద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోష్‌రెడ్డి వ్యవసాయక్షేత్రం 12 ఎకరాల్లో సాగు చేసిన ఆయిల్ ఫాంను ఆదివారం ఆయన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారన్నారు.పలు రకాల సబ్సిడీలు కూడా అందజేస్తున్నారని తెలిపారు. రైతులను ప్రోత్సహించి సాగును పెంచేందుకు ఆయిల్ ఫెడ్‌చైర్మెన్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కృషిని ఆయన అభినందించారు. మార్కెట్లో ఆయిల్ ఫామ్ కు మంచి డిమాండ్ ఉందని, తక్కువ పెట్టుబడితో సాగు చేసే అవకాశం ఉన్నందున రైతులు ఆయిల్ ఫాం సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, అడ్డగూడూర్ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ తీపిరెడ్డి మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మునుగోడు

ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చలమల కృష్ణారెడ్డిని ఆదివారం మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు హైదరాబాదులోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ కంచుకోటలో రాబోయే కాలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుల పనిచేయాలని యువకులకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలోని ప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాల నరసింహ యాదవ్, బిజన్ కుమార్ కుర్మా, దాసరి శంకర్‌యాదవ్, సూర మహేష్ ముదిరాజ్, జాల నరసింహయాదవ్, చేపూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



అనాథల అరిగోస దీక్షను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంఎస్‌సీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 30 తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే అనాథల అరిగోస దీక్షను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ కోరారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో ప్రచారం చేస్తూ తల్లి తండ్రి లేని పిల్లలను సేకరించుట ప్రచారం చేసి మాట్లాడారు. 2015లో సీఎం కేసీఆర్ తల్లి తండ్రి లేని అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకులు ఒగ్గు ఏసోబు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పిడమర్తి వెంకట్రావు, ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు నారకట్ల శ్రీను, సోమపంగు కుటుంబరావు, చింతల రాజేష్, మొల్గూరి రమేష్, నారకట్ల క్రాంతి, ఒగ్గు రమేష్, సురాపల్లె సాయి, చింతల భీష్మ, బొజ్జ దాసు, పాశం వెంకటేశ్వర్లు, ఒగ్గు ఏసు, నారకట్ల పండు తదితరులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

ఆత్మకూరుఎస్ : గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని నశీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎన్నికయ్యారు.ఆదివారం మండలకేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.అనంతరం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు.గీత కార్మికులకు రూ.5 వేలపింఛన్, ప్రతిగ్రామానికి ఐదెకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.చౌగాని శ్రీనివాస్‌గౌడ్,చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్,వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.సోమన్న ఎన్నిక పట్ల మండలఅధ్యక్షులు జలగంమల్లేష్, ఆ సంఘం నాయకులు భిక్షంగౌడ్, ప్రవీణ్ గౌడ్ లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, శ్రీను,వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా శతఘటాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వందలాది మంది మహిళా భక్తులతో శతఘటాభిషేక మహోత్సవం నిర్వహించారు.మహిళలు శతఘటాభిషేకాలతో గ్రామ పురవీధులగుండా ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గోశిక నర్సింహ, గోశిక భావనారుషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత, వనం హరికృష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, బోనకుర్తి యాదగిరి, పుష్ప, వినోద, బడుగు జయప్రకాశ్, మహిళలు పాల్గొన్నారు.

మండల దీక్షకు మద్దతు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆదివారం కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్లఅయిలయ్య సంఘీభావం తెలిపారు.దీంతో పాటు రూ.50 వేల విరాళం ప్రకటించారు.దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రఘునాథపురం గ్రామాన్ని నూతనమండలం ఏర్పాటుకు ప్రభుత్వం కృషిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెద్దఎత్తున ఆందోళన చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. గతంలో అతితక్కువ గ్రామాలతో నూతనమండలం ఏర్పాటు చేసిన ప్రభుత్వం మొన్నటికి మొన్న భూపాల్పల్లి జిల్లాలో కేవలం ఎనమిది గ్రామాలతో నూతనంగా మండలం ఏర్పాటు చేసి గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం రఘునాథపురం గ్రామం చుట్టూ సుమారు 12 గ్రామాలతో నూతన మండలం ఏర్పాటు చేసుకొనివిధంగా కావాల్సిన సౌకర్యాలు,సరిపడా జనాభా భూములు, భవనాలు, వసతులు ఉన్నప్పటి నూతన మండలం ఏర్పాటులో జాప్యం ఎందుకో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, రాజపేట మండల అధ్యక్షుడు నెమిల మహేందర్‌గౌడ్, తెలంగాణబీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్, చిమ్మి సత్యనారాయణ,బొంతసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తామన్నారు.నూలుపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని 4కిలోల నుంచి 6 కిలోలకు పెంచి ప్రతినెలా కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.నూలు, రంగులు, రసాయనాలు, బట్టలపై కేంద్ర ప్రభుత్వం వేస్తున్న జీఎస్టీతో చేనేత రంగం నిర్వీర్యమవుతుందని, కార్మికులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత బీమా సంక్షేమ పథకాలు కార్మికులకు సక్రమంగా అందడం లేదని, చేనేత బీమా వయస్సుతో నిమిత్తం లేకుండా కార్మికులందరికీ అమలు చేయాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేనివారికి స్థలం ఇవ్వడంతో పాటు ఇల్లుతో కలిపి వర్క్ షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేతకార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, జెల్ల గణేష్, జెల్ల వెంకటయ్య, చింతకింది లక్ష్మి, జెల్ల శాంతమ్మ, వడ్డేపెల్లి లక్ష్మణ్, జెల్ల పల్లవి తదితరులు పాల్గొన్నారు.





భోగ శ్రావణికి మద్దతు తెలిపిన పద్మశాలీ సంఘం సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిని ఆదివారం జగిత్యాలలోని ఆమె నివాసంలో ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆమె రాజీనామా సందర్భంగా కంటతడి పెట్టగా, సంఘీభావం తెలిపి వారికి పూర్తి మద్దతుగా ఉంటామని చెప్పారు. పద్మశాలి సమాజమునకు రాజ్యాధికారం అత్యవసరం అని ఆ పోరాటంలో ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఆడేపు బాలస్వామి, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, కార్యదర్సులు గుజ్జ అశోక్, భోగ వెంకటాచలం, ప్రచార కార్యదర్శి భోగ సంతోస్,చింతకింది సిద్ధులు , యువజన విభాగం కార్యదర్శి మంగళపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జడల రామలింగేశ్వర స్వామిరథోత్సవం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో ఆదివారం జడల రామలింగేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, రథోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, నాంపల్లి మండలం రైతుబంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కళ్ళు స్వాతి, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, యరగండ్ల సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య, టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ ముద్దం నరసింహగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, సిద్దాపురం జంగయ్య, ఇబ్రహీం, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-పెద్దవూర

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందు తుందని ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీజేపీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేధితారెడ్డి, ఎస్ఐ పరమేష అన్నారు. ఆదివారం మండలంలోని కటికర్ల గూడెం గ్రామంలో ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుకిరెడ్డి నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు ఏరుకొండ నరసింహ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చెన్నం గంగ, మహిళా మోర్చా కార్యదర్శి ఏరుకొండ పద్మ, జిల్లా నాయకులు గోవిందు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు చిట్టిమల్ల శివ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెన్నం నరేష్, బీజేపి నాయకులూ చలకుర్తి శ్రీను పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన రామచర్ల రామ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం పరామర్శించారు. వారి సొంత ఖర్చులతో 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి భిక్షపతి, వార్డుసభ్యులు సువర్ణ, బోడవిజయ్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కందులగోవర్ధన్, నాయకులు చంద్రయ్య, లక్ష్మీ, అంజయ్య, ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బీబీనగర్

మండలపరిధిలోని గూడూరు గ్రామంలో గల శ్రీఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి నవగ్రహ శివ ధ్వజ ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాషబోయిన బాల ప్రసాద్, ఈసారపు బాలరాజు, వనంశేఖర్, రాగిరి లక్ష్మీదేవిశంకర్, బద్ధం నర్సింహారెడ్డి, బోయపల్లి రజితరాజశేఖర్, దేవాలయ కమిటీ సభ్యులు వనం వెంకటేష్, బోయపల్లినర్సింహారెడ్డి, జానసత్యనారాయణ, అంకర్ల అశోక్ పాల్గొన్నారు.

దేవాలయాల భూములు పేదలకు పెంచాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గత ప్రభుత్వాలు దేవాలయాలకి కేటాయించిన భూములు పేదలకు పంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆదివారంఆ పార్టీ కార్యాలయం ఆవరణలో ముఖ్యకార్యకర్తల సమావేశం సమావేశం మహిళా సమైక్య మండల అధ్యక్షులు జానమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులు అయిలి సత్తయ్యతో కలిసి మాట్లాడారు.ప్రభుత్వభూములు, దేవాలయ భూములు అర్హులైన పేదలకు పంచాలని సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయం ముందు అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు.ప్రభుత్వం అర్హులైన పేదల లిస్టు, సర్వేలు చేస్తామని కాలయాపన చేయడం సరికాదన్నారు.అర్హులైన లిస్టును పొందుపరిచి అందరికీ ఇండ్లు వచ్చేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గంధమల్ల చెరువును రిజర్వాయర్ చేయాలని, బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి రిజర్వాయర్ చేయాలని కోరారు.బస్వాపురం, బీ.తిమ్మాపురంలో కోల్పోతున్న భూములరైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.బునాదిగాని కాలువతో పాటు, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చౌడబోయిన కనకయ్య, పరుశరాములు, ఆంజనేయులు ,రాజు , సరళ ,ప్రవీణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-భువనగిరి

ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా ఆదివారం బీచ్ మొహల్లా హైస్కూల్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయుల సౌకర్యార్థం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సహాయకేంద్రంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టులలో లోపాలు ఉన్నాయన్నారు.వాటిని వెంటనే సరిచేయాలని, ఉపాధ్యాయుల అభ్యంతరాలను పరిష్కరించాలని కోరారు.పదోన్నతుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అధికారులను కోరారు.ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు వివిధ కారణాల రీత్యా హాజరుగాని ఉపాధ్యాయులకు మరోసారి అవకాశం కల్పించాలని డీఈఓకు ప్రాతినిధ్యం చేయగా రేపు డీఓ కార్యాలయంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ అవకాశం కల్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, జిల్లా కార్యదర్శులు బి.ముత్యాలు, ఎస్ సుధర్మారెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, కంచి రవికుమార్, జీవీ రమణారావు, జి.వెంకటేశం పాల్గొన్నారు.

